# లలిత ఇంగ్లీషు పాండిత్యం

[ చిన్న కథ ]

వయస్సు ముదరని
బావామరదళ్ల
చదువు ముచ్చట్లు

రచయిత :

## జనస్వామి కోదండరామశాస్త్రి

ఒకరోజు రాత్రిసమయాన వరండాలో దీపంముందు కూర్చొని సైన్సుపాఠం చదువుకుంటున్నా. లలిత నెమ్మదిగా నడుస్తూ చిరునవ్వుతో నాదగ్గఱకొచ్చి కూర్చుంది. దాని హస్తాలు మెల్లిగా నాహిస్టరీబుక్కుమీదకు జరిగినాయి. అందులో ఏదో పేజీతీసి 'అక్బరు గొప్ప రాజకీయవేత్త. అతడు హిందువులనూ, మహమ్మదీయులనూ సమదృష్టితో పరిపాలించెను......' అని అంటూ నాకంటె బిగ్గఱగా నాకు తోచకుండా చదవ మొదలెట్టింది.

పుస్తకం మూసేసి చేతితోపట్టుకుని 'అబ్బ! ఏమిటీగోల?' అన్నాను కొంచెం కోపంగా.

'ఇది గోలకాదోయ్, బావా! చదువు.' అని అంది లలిత చిరునవ్వుతో మాటల్ని ఒత్తి పలుకుతూ.

'ఈ పొలికేకలేనా చదువు?' అన్నాడు.

క్రిందిపెదవి లోపలికి అదిమిపెట్టుకుని కళ్లు పెద్దవిచేసి 'పొలికేకలు వెయ్యడంవల్లకూడా కొంత ప్రయోజనంవుంది. కంఠస్వరం సాఫీ తేలుతుంది.' అని తెల్లని పలువరస కనపడీ కనిపించకుండా నవ్వుతూ జవాబు.

'నీ కంఠస్వరం సాఫీతేలడం ఏమోగాని, యీ సైన్సుపాఠం రాకపోతే రేపు స్కూల్లో మాస్టరుమాత్రం నా వీపు పగలకొడతాడు.'

పకపకా నవ్వులు- అది నవ్వినకొద్దీ నాలో కోపం ఎక్కువగా రగుల్కొన్నది.

రెండు నిముసాలపాటు అట్లా నవ్వి 'అల్లరిపిల్లల్ని మేస్టరు కొడతాడంటే కొట్టడూ?' అంది.

'అవును. నేను అల్లరిపిల్లవాడ్ని. నువ్వు మహాబుద్ధిమంతురాలివి. ఏం? కదూ?'

నాలో కోపం హెచ్చినకొద్దీ లలిత నవ్వు ఎక్కువవుతోంది.

'నేనేం అల్లరిదాణ్ణి కాదు. అల్లరివాళ్ళే పెదవిలు బిగపెడతారు. కళ్లురిమి చూస్తారు. వారానికి రెండు పెన్సిళ్లు చొప్పున పారేసుకుంటూ వుంటారు. అదేమిట్రా అని పెద్దవాళ్లు కోప్పడితే గావ్ మని ఏడుస్తూంటారు. పాఠాలు చదువుకోకుండా బళ్ళోకి పోయి మేస్టరుగారిచేత వీపు వాయింపించుకుంటారు...' పెదవిలు ముచ్చటగా కదుల్చుతూ, అవసరమైన చోట్ల చేతివ్రేళ్ళతో సౌంజ్ఞలు చేస్తూ, పాఠం వప్పచెప్పినట్లుగా గబగబా అంటున్న ఆ మాటలు వినగానే నాకు ఆపుకోలేని నవ్వు వచ్చింది.

ఏమీ చలించకుండా చిరునవ్వుతో మళ్ళీ వరస అందుకుంది. 'ఎప్పుడు పడితే అప్పుడు నవ్వుతారు. స్కూలు వదిలాక స్నేహితులతో తిరిగితిరిగి పొద్దుపోయేవరకూ ఇంటిముఖం చూడరు. దీపానికయినా విసుగెత్తుతుందిగాని వాళ్ళకుమాత్రం పాఠంరాదు— ఇటువంటివాళ్లు అల్లరిపిల్లలు కాని నేనెందు కవుతానోయ్? బావా! చెప్పు. నేను బుద్ధిమంతురాల్ని. ఎంత శ్రద్ధగా చదువుతున్నానో చూడు' అని అంటూ అక్కడ

వున్న ఓ పుస్తకం తెరిచి ఖంగుమని ప్రతిధ్వనించేలాగు 'ఏ అనువాడు గంటకు ఆరుమైళ్లునడచెను. బి అనువాడు తొమ్మిదిమైళ్లు నడిచెను. సి అనువాడు పన్నెండు మైళ్లు నడిచెను...' అని చదువుతూండగా నేను ఫక్కునవ్వాను.

'ఏమే గుడ్ బాయ్! అంత నవ్వెందుకొస్తుందీ? చదువుకో.' అంది.

ఆ ఇంగ్లీషుముక్క వినేటప్పటికి నానవ్వు మరీ ఎక్కువైంది లలితకు అసలు ఇంగ్లీషురాదు. ఎక్కడో ఎవరో మాట్లాడుకుంటుంటే వినొస్తుంది. చెడా మడా వాగేస్తుంది.

“లలితా! గుడ్ బాయ్ అంటే అర్థమేమిటే?”

“ఆఁ. నీకు వచ్చినంతమాత్రపు ఇంగ్లీషు నాకు రాదనుకున్నావా?”

“అవును. చెప్పు”

“గుడ్ బాయ్ అనగా ఓఅల్లరి పిల్లవాడా అని అర్థం-”

“చాలా బాగుంది, లలితా! నీ ఇంగ్లీషు” అని విరగబడి నవ్వడం చూసి లలిత కొంచెం ముఖం చిన్నబుచ్చుకుని “ఎందుకోయ్ వెల్ అట్లా నవ్వుతావ్” అని అంది.

నవ్వు ఆపుకుంటూ “వెల్ అంటే అర్థమేమిటి? లలితా!”అనిఅడిగాను,

లలిత తడుముకోకుండా వెంట

## కలిగినవారి కోడలికి

ఆశ్వయుజమాసములో అట్లు తినా ప్రొద్దుండదు—

కార్తిక మాసములో కడవ కడగా ప్రొద్దుండదు—

పుష్య మాసములో పూసగుచ్చా ప్రొద్దుండదు—

మాఘమాసములో మాట్లాడా ప్రొద్దుండదు—

ఈమాటలు పై నాలుగుమాసాల్లో పగళ్లు సన్నంగా వుండడాన్ని తెలిపే నానుడులు.

---

నే జవాబు చెప్పింది “మనిషి అని అర్థం-”

“వెర్, లలితా! వెల్. వెల్” అని నేను నవ్వుతూండడం చూసి లలిత, మూతినికోపంగా ముడుచుకుని 'చూడమ్మా, చూడమ్మా నన్ను వెల్ అన్నాడు. నేనేం కాను వెల్ని. నువ్వవుతావ్, మీ అన్నయ్యవతాడు. మీఒదినఅవుతుంది.' అని అంది.

“వెల్ అంటే ఏమిటనుకున్నావ్? లలితా' బాగు అని అర్థం-”

“ఆఁ. అంతమాత్రం నాకు తెలియదనుకున్నావేం. నన్ను తప్పుడుమాట అని మళ్ళీ తప్పుకుంటున్నావ్? వెల్ అనగా 'సన్యాసీ' అని కాదేం?”

“కాదు, లలితా”

“కాదేం? మానాన్న ఇంట్లో లేడే! సరే కానియి. ఆ ఇన్స్పెక్టరుగారి దగ్గఱ కెళదాం రా”అని అంటూ నన్ను చెయ్యిపట్టుకుని ఎదుటింట్లో కాపురంవున్న ఇన్స్పెక్టర్ గారివద్దకు తీసుకెళ్ళింది. మా ఇద్దర్నీ చూడగానే ఆయన చిన్నగా నవ్వుతూ “ఏం లలితా? మీ బావమీద ఇప్పుడేమన్నా కేసు పెట్టావా ఏమిటే?” అన్నాడు-

“చూడండి నన్ను ఇతను వెల్ అన్నాడు-”

“మంచిదేగా”

“ఏం మంచిదండీ- నన్ను వెల్ అంటేనూ—”

“వెల్ అంటే మంచిమాటే నమ్మా”

“మంచిమాట ఎందుకవుతుందండి- నాకు తెలియదనుకున్నారా?”

“ఆఁ నువు చెప్పు-”

“'సన్యాసి'అని కదూ అర్థం”

ఆయన పకపకా నవ్వుతూ “బలేదానివమ్మా, లలితా! నీచేత కొత్తగా ఒక డిక్షనరీ రాయించాలిసిందే” అని అనడం విని లలిత బయటికొచ్చేసింది-

గడియారం పదికొట్టాక రళ్ళ నాన్న ఇంటికిరాగానే అంతదతావ మేలుకుని ఆయనతో జరిగిందీకూాం చెప్పింది. ఆయన 'అది మంచిమాటేనమ్మా' అని నచ్చచెప్పేవరకూ లలిత సంతృప్తి పడిందికాదు-